Teachingninja.in

Latest Govt Job updates

Private Job updates

Free Mock tests available

Visit - teachingninja.in

# TSPSC
# TRT SA

## Previous Year Paper
## (Biology)
## 2018

Teachingninja.in

1. ఇటీవల మరణించిన వింబుల్డన్ మాజీ చాంపియన్ జానా నోవాత్న ఏ దేశానికి చెందిన క్రీడాకారిణి?

   1) చెక్ రిపబ్లిక్ 2) ఫ్రాన్స్ 3) ఇటలీ 4) జర్మనీ

2. 2017 'అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షక దినోత్సవం' థీమ్ ఏమిటి?

   1) ఓజోన్: మిషన్ టు ప్రొటెక్ట్ వరల్డ్
   2) మిషన్ ఓజోన్
   3) ఓజోన్ అండ్ క్లైమేట్: రిస్టోర్డ్ బై ఎ వరల్డ్ యునైటెడ్
   4) కేరింగ్ ఫర్ ఆల్ లైఫ్ అండర్ ద సన్

3. కింది వాటిలో ఏ సదస్సు ఎక్కడ జరిగిందో జతపరచండి:

| | |
|---|---|
| ఎ) ఆసియాన్ సదస్సు 2017 | 1) భారతదేశం |
| బి) బ్రిక్స్ సదస్సు 2017 | 2) జర్మనీ |
| సి) జి-20 సదస్సు 2017 | 3) చైనా |
| డి) ఆర్‌సిఇపి 2017 | 4) ఫిలిప్పీన్స్ |

   వీటిలో సరియైన జతలను ఎంపిక చేయండి:

   1) ఎ-4, బి-2, సి-1, డి-3 2) ఎ-3, బి-1, సి-2, డి-4
   3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-2, బి-3, సి-1, డి-4

4. కింది అంశాలను పరిగణించండి:

   ఎ) ఇటీవల అంతర్జాతీయ న్యాయ సంస్థ సభ్యత్వం నుండి అమెరికా బయటికి వచ్చింది.
   బి) ఐక్యరాజ్య విద్యా సాంస్కృతిక సంస్థ (యునెస్కో) సభ్యత్వం నుండి 'బురుండీ' బయటికి వచ్చింది.

   వీటిలో సరియైన జవాబు ఏది?

   1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
   3) ఎ మరియు బి 4) ఎ మరియు బి రెండూ కావు

5. కింది అంశాలను పరిశీలించండి:

   A) SAM (స్కామ్) అనే రోబో సౌదీ అరేబియా దేశ పౌరసత్వం పొందిన మొట్టమొదటి రోబో.
   B) SOFIA (సోఫియా) అనే రోబో మొట్టమొదటి రాజకీయ రోబో.

   వీటిలో సరియైన జవాబు ఏది?

   1) A మాత్రమే 2) B మాత్రమే
   3) A మరియు B 4) A మరియు B రెండూ కావు

[P.T.O.

Teachingninja.in

6. అంతర్జాతీయ శ్రామిక సంస్థ (ఐ.ఎల్.ఓ.)కు సంబంధించి రెండు ప్రధాన సదస్సులను పరిగణించండి:

ఎ) హింసకు వ్యతిరేకంగా చేసిన ఒడంబడికను భారతదేశం ఆమోదించింది.

బి) బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా చేసిన ఒడంబడికను భారతదేశం సరిదిద్దింది.

వీటిలో సరైన జవాబు ఏది?

1) ఎ మాత్రమే
2) బి మాత్రమే
3) ఎ & బి
4) ఎ & బి రెండూ కావు

7. సంప్రితి-7 పేరిట మొదలైన భారత్ - బంగ్లాదేశ్ సంయుక్త సైనిక విన్యాసాలు ఏ రాష్ట్రంలో జరిగాయి?

1) మేఘాలయ, మిజోరాం
2) త్రిపుర, పశ్చిమ బెంగాల్
3) పశ్చిమ బెంగాల్, మిజోరాం
4) నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్

8. 2017 ఆసియా కప్ మహిళల హాకీ టోర్నమెంట్‌లో భారత జట్టు బంగారు పతకాన్ని సాధించింది. గతంలో భారత జట్టు ఏ సంవత్సరంలో ఈ పతకాన్ని గెలుచుకుంది?

1) 2010
2) 2008
3) 2006
4) 2004

9. భారతదేశంలోని తొలి మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ని ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

1) పంజాబ్
2) మహారాష్ట్ర
3) గోవా
4) కర్ణాటక

10. దేశంలోని ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో హిందువులకు మైనారిటీ హోదా ఇవ్వవచ్చా లేదా అనే విషయాన్ని పరిశీలించడానికి ఎవరి అధ్యక్షతన ఒక కమిటీని జాతీయ మైనారిటీ కమిషన్ నియమించింది?

1) సయ్యద్ గయోరుల్ హసన్ కమిటీ
2) జార్జి కురియన్ కమిటీ
3) అశ్విని ఉపాధ్యాయ కమిటీ
4) పి.గిరిదాస్ కమిటీ

11. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పల్స్ రిసెర్చ్ ఎక్కడ ఉంది?

1) ఉత్తరప్రదేశ్
2) మధ్యప్రదేశ్
3) గుజరాత్
4) పంజాబ్

12. భారతదేశంలోని ఏ నగరం తొలిసారిగా సొంతంగా ఒక లోగోను రూపొందించుకుంది?

1) పూణె
2) ఢిల్లీ
3) చెన్నై
4) బెంగళూరు

Teachingninja.in

13. టూరిజం ఆస్ట్రేలియాకి మొదటి భారత మహిళా రాయబారిగా నియమితురాలైన బాలీవుడ్ నటి ఎవరు?

1) కరీనా కపూర్
2) దీపికా పడుకొనె
3) ఐశ్వర్యా రాయ్
4) పరిణితీ చోప్రా

14. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేయాలనుకునే ఓబిసి అభ్యర్థుల క్రీమీ లేయర్ పరిమితిని భారత ప్రభుత్వం ఎంతకు (రూపాయలలో) పెంచింది?

1) ఆరు లక్షలు
2) ఏడు లక్షలు
3) ఎనిమిది లక్షలు
4) తొమ్మిది లక్షలు

15. జాతీయ రహదారుల్లో ఎలక్ట్రానిక్ టోల్ వసూలు సులువుగా చేసేందుకు నేషనల్ హైవేస్ అథారిటీస్ సంస్థ రూపొందించిన ప్రత్యేకమైన ఏప్ (app) ఏమిటి?

1) MyFASTag
2) MFASTag
3) MineFASTag
4) MiFASTag

16. భారతదేశం డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ పితామహుడిగా పేరొందిన లాల్జీ సింగ్ ఇటీవల మరణించారు. ఆయన ఏ ప్రతిష్ఠాత్మక సంస్థకు డైరెక్టర్‌గా ఉండేవారు?

1) సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి)
2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి)
3) ఇండియన్ ఇమ్యునొలాజికల్స్ లిమిటెడ్
4) సెంటర్ ఫర్ స్టెమ్ సెల్ సైన్స్

17. ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పోర్టల్ పేరు ఏమిటి?

1) జనహిత
2) ప్రజాహిత
3) ప్రజాబాట
4) ప్రజామాట

18. కింది అంశాలను పరిగణించండి:

ఎ) హైదరాబాద్‌లో శాసనసభ భవనం ముందున్న 'అమర వీరుల స్మారక స్థూపం' శిల్పకారుడు ఏలె లక్ష్మణ్.

బి) 'ఆర్ట్-లవర్స్' అను సంస్థను బి.నర్సింగ్ రావ్ అను తెలంగాణ చిత్రకారుడు స్థాపించాడు.

సి) బైరోజు వెంకట రమణా చారి అను నిర్మల్ కళాకారుడు తెలంగాణ తల్లి శిల్పాన్ని కొయ్య బొమ్మలతో రూపకల్పన చేశాడు.

వీటిలో సరియైన అంశాలు ఏవి?

1) ఎ మరియు బి మాత్రమే
2) బి మరియు సి మాత్రమే
3) ఎ మరియు సి మాత్రమే
4) ఎ, బి మరియు సి

[P.T.O.

Teachingninja.in

19. సింగరేణి బొగ్గు తవ్వి తీయడం కోసం 1886లో ఏర్పాటైన కంపెనీ ఏది?

1) సింగరేణి కాలరీస్ లిమిటెడ్
2) నిజాం కోల్ కాలరీస్ లిమిటెడ్
3) హైదరాబాద్ దక్కన్ మైనింగ్ కంపెనీ
4) నిజాం మైనింగ్ కార్పొరేషన్

20. పశ్చిమ, ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని దాదాపు రెండు వందల సంవత్సరాలకు (సా.శ.750-973) పైగా పాలించిన వేములవాడ చాళుక్యుల తొలి రాజధాని ఏది?

1) వేములవాడ
2) బోధన్
3) కరీంనగర్
4) కాళేశ్వరం

21. భారతదేశ విద్యావ్యవస్థలో 10+2+3 మాదిరిని ఈ కమిషన్/కమిటి సిఫార్సు చేసింది.

1) ముదలియార్
2) కొఠారి
3) రాధాకృష్ణన్
4) ఈశ్వరీబాయి పటేల్

22. ఈ క్రింది ప్రవచనాలను పరిశీలించండి.

ఎ) ప్రజాస్వామ్య పౌరసత్వంను పెంపొందించుట
బి) సాంఘిక, నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుట
సి) వృత్తి సామర్థ్యమును పెంపొందించుట
డి) ఆధునీకరణ ప్రక్రియను త్వరితగతి చేయుట

సరియైన సమాధానాన్ని గుర్తించండి:

1) బి మరియు డి మాత్రమే
2) ఎ మరియు బి మాత్రమే
3) సి మరియు డి మాత్రమే
4) ఎ మరియు సి మాత్రమే

23. ఈ క్రింది వాటిని జత పరచండి:

| | |
|---|---|
| ఎ) 1952-53 | 1) కొఠారి కమిషన్ |
| బి) 1964-66 | 2) జాతీయ విద్యా విధానం |
| సి) 1957-59 | 3) రాధాకృష్ణన్ కమిషన్ |
| డి) 1968 | 4) ముదలియార్ కమిషన్ |
| | 5) స్త్రీ విద్యపై జాతీయ కమిటీ |

సరియైన జతను ఎంపిక చేయండి.

1) ఎ-2, బి-4, సి-3, డి-5
2) ఎ-4, బి-1, సి-5, డి-2
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-3, బి-4, సి-5, డి-2

Teachingninja.in

24. ఈ దిగువ జతలను పరిశీలించండి:

ఎ) వృత్తి నైపుణ్యం

బి) జ్ఞానాత్మక నైపుణ్యం

సి) సాంఘిక నైపుణ్యం

డి) భావోద్వేగముల సర్దుబాటు నైపుణ్యం

1) జట్టు ఒత్తిడి నుండి అధిగమించాడు

2) సహానుభూతి

3) మంచి ప్రవర్తన

4) స్వీయ అప్రమత్తత

5) వడ్రంగి పని

సరియైన జతను ఎంపిక చేయండి.

1) ఎ-3, బి-1, సి-4, డి-2

2) ఎ-5, బి-3, సి-1, డి-2

3) ఎ-2, బి-4, సి-1, డి-3

4) ఎ-5, బి-4, సి-2, డి-1

25. ఈ దిగువ నీయబడిన విద్యకు సంబంధించిన జోక్యాలను పరిశీలించండి:

ఎ) NCF

బి) RTE

సి) NPE

డి) NCPCR

ఇ) SUCCESS

కాలక్రమములో సరియైన క్రమమును గుర్తించండి.

1) ఎ, బి, డి, ఇ, సి

2) బి, ఇ, డి, ఎ, సి

3) సి, ఎ, డి, ఇ, బి

4) డి, ఎ, సి, బి, ఇ

26. విద్యార్థుల ప్రతిభను అంచనా వేయుటకు సంబంధించిన కొన్ని పద్ధతులను ఈ దిగువ పేర్కొనబడినవి. వాటిని పరిశీలించండి.

ఎ) ఎలిమెంటరీ స్థాయిలో మూడవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు మౌఖిక, రాత మరియు పరిశీలన వంటి వివిధ పద్ధతులను అసెస్‌మెంట్‌నకు ఉపయోగించవచ్చు.

బి) ఏడవ తరగతి నుండి పరీక్షలను టెర్మ్ వారీగా ప్రారంభించవచ్చు

సి) మూడవ తరగతి నుండి పిల్లల యొక్క స్వీయ మూల్యాంకనము కూడా రిపోర్టు కార్డులో ఒక భాగము కావచ్చు.

ఇందులో ఎన్‌సిఎఫ్-2005 సూచించిన సరియైన సూచనలను గుర్తించండి.

1) ఎ మరియు బి మాత్రమే

2) బి మరియు సి మాత్రమే

3) ఎ మరియు సి మాత్రమే

4) ఎ, బి మరియు సి

[P.T.O.

Teachingninja.in

27. ఉపాధ్యాయ విద్యకు సంబంధించి ఎన్‌సిఎఫ్-2005 చేసిన సూచనలను పరిశీలించండి.

ఎ) ఉపాధ్యాయ విద్య పాఠశాల వ్యవస్థకు ఉద్భవించే అత్యవసరాలకు సున్నితంగా ఉండాలి, మిక్కిలి చైతన్యవంతమవ్వాలి

బి) అభ్యసనా వాతావరణమును కల్పించుట కొరకు ఉపాధ్యాయునకు స్వతంత్ర్యత అవసరం లేదు

సి) ఉపాధ్యాయ విద్య, విద్యార్థి - ఉపాధ్యాయులకు హితబోధకునిగా సలహాలు ఇచ్చే నైపుణ్యాలను, సామర్థ్యాలను కలిగించే సహాయకారిగా అభ్యసనం సులభతరం చేసి అభివృద్ధి పరిచే విధంగా ఉండాలి.

ఇందులో సరియైనది.

1) ఎ మాత్రమే
2) ఎ మరియు సి మాత్రమే
3) సి మాత్రమే
4) బి మరియు సి మాత్రమే

28. చెవిటివారి కొరకు 'చేతివేళ్ల స్పర్శ ద్వారా స్పెల్లింగును' తెలుసుకొనుటకు తొలి భాషాంతరమును రూపొందించినవారు.

1) వాలెన్‌టైన్ వాయ్
2) పాదర్ లిపీ
3) జాన్ మరేగాస్‌పర్ట్ ఇటార్డ్
4) జాన్ క్రిష్టాఫర్

29. ఈ దిగువ జతలను పరిశీలించండి.

ఎ) డిస్‌గ్రాఫియా – చేతిరాత వైకల్యము

బి) డిస్ ప్రాక్సియా – అంకగణిత వైకల్యము

సి) డిస్ లెక్సియా – పఠన వైకల్యము

సరియైన జతలను ఎంపిక చేయండి.

1) ఎ, బి మరియు సి
2) ఎ మరియు బి మాత్రమే
3) ఎ మరియు సి మాత్రమే
4) బి మరియు సి మాత్రమే

30. ఈ దిగువ జతలను పరిశీలించండి.

ఎ) శాంతి — 1) సౌందర్య సంబంధమైన విలువలు

బి) నీతులు — 2) సాంఘిక బాధ్యతలకు సంబంధించిన విలువలు

సి) మధుర స్వరం ఎడల గౌరవం, శ్రద్ధ — 3) వ్యక్తిగత సిద్ధాంతములను సూచించును

సరియైన జతలను ఎంపిక చేయండి.

1) ఎ-1, బి-3, సి-2
2) ఎ-3, బి-1, సి-2
3) ఎ-1, బి-2, సి-3
4) ఎ-2, బి-3, సి-1

Teachingninja.in

31. ఈ దిగువ వివరణలను పరిశీలించండి.

ఎ) 'పై నుండి దిగువకు' అను ఉపగమనము

బి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య దీర్ఘకాలం నిలువగల ఆర్థిక భాగస్వామ్యం

సి) ప్రత్యేకంగా దృష్టి సారించదగిన గ్రూపు వారికి సంబంధించిన విద్య సర్వశిక్ష అభియాన్‌కు చెందిన ప్రధాన అంశాలకు సంబంధించిన

సరియైన వివరణలను ఎంపిక చేయండి.

1) ఎ మరియు సి మాత్రమే
2) ఎ, బి మరియు సి
3) బి మరియు సి మాత్రమే
4) ఎ మరియు బి మాత్రమే

32. "తన పరిసరాలను నియంత్రించగలిగి తన అవకాశాలు అందిపుచ్చుకోగలిగే విధంగా వ్యక్తి యొక్క సకల శక్తి సామర్థ్యాలను వికాసం చెందించేదే విద్య" అని విద్యను నిర్వచించినది

1) జాన్ డ్యూయి
2) పెస్టా లీజి
3) ఫ్రాబెల్
4) స్పెన్సర్

33. 'ఆధునీకరణ ప్రక్రియను వేగిరపరచడం' విద్యా లక్ష్యంగా సూచించినది.

1) మాల్కం ఆదిశేషయ్య కమిటీ
2) మొదలియార్ కమిషన్
3) కొఠారి కమిషన్
4) నూతన విద్యా విధానం 1986

34. 1910 సంవత్సరంలో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యావకాశాలను భారతదేశంలో కల్పించాలని రాజ్య సంబంధమైన శాసనమండలిలో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టినవారు.

1) బాల గంగాధర్ తిలక్
2) చిత్తరంజన్ దాస్
3) గోపాలకృష్ణ గోఖలే
4) లాలా లజపతిరాయ్

35. ఆర్.టి.ఇ. చట్టం-2009, చాప్టర్-4, సెక్షన్ 29 ఈ అంశమును ప్రస్తావిస్తుంది.

1) కరికులమ్ మరియు మూల్యాంకన విధానములు
2) ఉపాధ్యాయ - విద్యార్థి నిష్పత్తి
3) పరీక్షలు మరియు సర్టిఫికెట్లు
4) బాలల హక్కుల పర్యవేక్షణ

[P.T.O

Teachingninja.in

36. కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్ మరియు ఇతర కమిషనర్లను ఈ దిగువ సభ్యులు గల కమిటీ సూచనల మేరకు భారత రాష్ట్రపతి నియమిస్తారు.

1) ప్రధానమంత్రి అధ్యక్షులుగా, లోక్‌సభలో మరియు రాజ్యసభలో ప్రతిపక్ష నాయకులు సభ్యులుగా ఉన్న కమిటీ.

2) ప్రధానమంత్రి అధ్యక్షులుగా, లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకులు మరియు ప్రధానమంత్రి సూచించిన ఒక కేంద్ర క్యాబినెట్ మంత్రి సభ్యులుగా ఉన్న కమిటీ.

3) ప్రధానమంత్రి అధ్యక్షులుగా, లోక్‌సభ స్పీకరు మరియు రాజ్యసభ చైర్మన్ సభ్యులుగా ఉన్న కమిటీ.

4) లోక్‌సభ స్పీకరు అధ్యక్షులుగా, లోక్‌సభ మరియు రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు సభ్యులుగా ఉన్న కమిటీ.

37. ఈ దిగువ వాటిలో ఏది ఆర్ఎంఎస్ఎ యొక్క లక్ష్యం "కాదు"?

1) నియమిత స్టాండర్డ్ మేరకు ప్రతి సెకండరీ పాఠశాలలో భౌతిక వసతులు, సిబ్బంది, కావలసిన సామగ్రిని సమకూర్చుట.

2) నివాసమునకు 5 కిలోమీటర్ల పరిధిలో సెకండరీ పాఠశాల 7-10 కిలోమీటర్ల పరిధిలో ఉన్నత సెకండరీ పాఠశాల సౌకర్యమును కల్పించుట.

3) 2017 నాటికి సెకండరీ విద్యలో సార్వజనిక అందుబాటు, 2020 నాటికి సార్వజనిక నిలుపుదలను సాధించుట.

4) ప్రతి మండల కేంద్రంలో మాదిరి పాఠశాలను ఏర్పాటుచేయుట.

38. క్రోమోజోముల అపసవ్యత వలన కలుగు మానసిక వైకల్యంను ఇలా పిలుస్తారు.

1) డౌన్ సిండ్రోమ్
2) క్రెటినిజం
3) ఫినైల్ కీటోన్యూరియా
4) క్రేనియల్ అనోమలిస్

39. సెకండరీ విద్య సార్వజనీకరణకు సంబంధించి, ఓపెన్ స్కూల్ వ్యవస్థ పూర్తిగా అభివృద్ధి చెందినప్పుడు కనీసం సెకండరీ విద్యలో 15% విద్యార్థులను కవర్ చేయాలని ఈ కమిటీ సూచించింది.

1) యశ్‌పాల్ కమిటీ
2) కేబ్ కమిటీ
3) ప్రొఫెసర్ రాంమూర్తి కమిటీ
4) సచార్ కమిటీ

40. జాతీయ సార్వత్రిక పాఠశాలలను ఈ సంవత్సరంలో స్థాపించడం జరిగింది.

1) 1992
2) 1978
3) 1987
4) 1989

Teachingninja.in

41. సూక్ష్మజీవులను ఉపయోగించి భూమిని కలుషితం చేసే విషపూరితమైన వ్యర్థాలను తొలగించే ప్రక్రియ.
    1) బయో ఫ్రూటిఫికేషన్
    2) బయో అక్యుమిలేషన్
    3) బయో రెమిడియేషన్
    4) బయో మాగ్నిఫికేషన్

42. కణజాల వర్ధనంలో అవయవోత్పత్తికి ఉపయోగించే హార్మోన్ల జత.
    1) ఆక్సిన్లు : జిబ్బాల్లిన్‌లు
    2) జిబ్బరెల్లిన్‌లు : సైటోకైనిన్‌లు
    3) సైటోకైనిన్‌లు : ఇథిలిన్
    4) ఆక్సిన్‌లు : సైటోకైనిన్‌లు

43. జన్యు పదార్థంగా పనిచేయు అణువుల యొక్క లక్షణం కానిది.
    1) ఇది తనంతట తాను ప్రతికృతిని జరుపుకొనే శక్తిని కలిగి ఉండాలి
    2) ఇది పరిణామం కొరకు ఈ అణువులు చాలా వేగంగా మార్పులకు అవకాశంగా కల్పించాలి
    3) ఇవి తమను తాము 'మెండలియన్ లక్షణాల రూపంలో వ్యక్తపరచ గలగాలి
    4) ఇవి రసాయనికంగా, నిర్మాణాత్మకంగా స్థిరత్వాన్ని కలిగి ఉండాలి

44. బఠాణీ మొక్కలో మెండల్‌చే అధ్యయనం చేయబడిన సరైన బహిర్గత లక్షణాల జత.
    1) ఆకుపచ్చ ఫలం: పసుపు రంగు విత్తనం
    2) పసుపు రంగు ఫలం: ఆకుపచ్చ విత్తనం
    3) గ్రీవస్థ పుష్పం: ఆకుపచ్చ రంగు విత్తనం
    4) అగ్రస్థ పుష్పం: పసుపు రంగు విత్తనం

45. ఏక కణ ప్రొటీన్లుగా వినియోగింపబడే శిలీంధ్రం.
    1) సైనిడెక్మస్ అక్యుటస్
    2) స్పైరులినా మాక్సియా
    3) మిథైలోఫిలస్ మిథలైట్రోపస్
    4) ఖీటోమియం సెల్యులైటికం

46. కిరణజన్య సంయోగక్రియ నిష్కాంతి దశలో ఏర్పడే మాధ్యమిక పదార్థాలను సరైన క్రమంలో అమర్చి జవాబును గుర్తించండి.
    ఎ) గ్లిజరాల్డిహైడ్ ఫాస్ఫేట్
    బి) ఎరిథ్రోజ్ ఫాస్ఫేట్
    సి) గ్లిజరికామ్లం
    డి) జైలులోస్ ఫాస్ఫేట్
    ఇ) సీడోహెప్ట్యులోజ్ ఫాస్ఫేట్
    ఎఫ్) రైబులోజ్‌బిస్ ఫాస్ఫేట్

    సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
    1) సి, బి, ఎ, డి, ఇ, ఎఫ్
    2) ఎఫ్, ఎ, సి, డి, బి, ఇ
    3) ఎఫ్, సి, ఎ, బి, ఇ, డి
    4) సి, ఎ, బి, ఇ, డి, ఎఫ్

47. సరైన వ్యాక్యాలను గుర్తించండి.
    ఎ) 'ఆక్సిన్'లు టొమాటోలో అనిషేక ఫలనాన్ని ప్రేరేపిస్తాయి
    బి) 'అబ్సిసికామ్లం' విత్తనాంకురణను మరియు భాష్పోత్సేకాన్ని పెంచే ప్రతిబల హార్మోన్
    సి) సైటోకైనిన్‌లు అగ్రాధిక్యతను పొగొట్టి, పత్ర వార్ధక్యాన్ని ఆలస్యపరిచే హార్మోన్
    డి) జిబ్బరెల్లిన్‌లు కణుపు మధ్యమాల పెరుగుదలను ప్రేరేపించే హార్మోన్

    సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
    1) ఎ, సి మరియు డి
    2) బి, సి మరియు డి
    3) ఎ మరియు బి మాత్రమే
    4) బి మరియు సి మాత్రమే

[P

Teachingninja.in

48. కింది మొక్కలను మరియు శాఖీయ ప్రత్యుత్పత్తి విధానాలను జతపరచండి.

జాబితా-1
ఎ) స్టోలన్
బి) రన్నర్‌లు
సి) పత్ర కోరకాలు
డి) పుష్ప కోరకాలు

జాబితా-2
1) బిగ్నోనియా
2) అగేవ్
3) జింజిబర్
4) ఫ్రాగేరియా
5) అగ్జాలిస్

సరియైన సమాధానాన్ని గుర్తించండి.
1) ఎ-2, బి-4, సి-5, డి-3
2) ఎ-4, బి-5, సి-1, డి-2
3) ఎ-5, బి-4, సి-1, డి-2
4) ఎ-4, బి-5, సి-2, డి-1

49. ఆమ్ల వర్షాలకు కారణమైన కాలుష్యకాలు.
1) $CO_2$, CO
2) $CH_3$, CO
3) CFC, $NO_2$
4) $SO_2$, $NO_2$

50. కింద పేర్కొనిన అవిష్కరణలను అవి కనుగొనబడిన క్రమంలో పేర్చి సరియైన జవాబును గుర్తించండి.
ఎ) పోలియోకు టీకా
బి) ఆడ అనాఫిలిస్ దోమలో ప్లాస్మోడియం
సి) పెన్సిలిన్ ఆవిష్కరణ
డి) 'డాలీ' గొర్రె

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
1) ఎ, సి, డి, బి
2) ఎ, బి, డి, సి
3) బి, సి, ఎ, డి
4) సి, బి, ఎ, డి

51. సరియైన జతను గుర్తించండి.
1) పాశ్చరైజేషన్‌ను కనుగొన్నది — డా॥ జోనస్ సాక్
2) వృక్ష కణం కనుగొన్నది — లీ వూవెన్ హాక్
3) జీర్ణాశయ అల్సర్‌కు కారణాన్ని కనుగొన్నది — మార్షల్ మరియు వారెన్
4) కిరణజన్య సంయోగక్రియకు కాంతి అవసరమని నిరూపించింది — వాన్ హెల్మెంట్

1) 1 మరియు 2
2) 2 మరియు 3
3) 3 మరియు 4
4) 1 మరియు 4

52. కాంతి విశ్లేషణలో 'ఒక నీటి అణువు' విశ్లేషణ చెందినప్పుడు ఏర్పడేవి.
1) $H_2$ మరియు (1/2 $O_2$)
2) $H^+$ మరియు $OH^-$
3) $H_2$ $O_2$ మరియు శక్తి
4) $H_2$ మరియు $O_2$

Teachingninja.in

53. కిరణజన్య సంయోగక్రియలోని నిష్కాంతి చర్య.

1) కాంతి లేనప్పుడు మాత్రమే జరుగుతుంది
2) కాంతి ఉన్నప్పుడు మాత్రమే జరుగుతుంది
3) కాంతి ఉన్నా, లేకున్నా జరుగుతుంది
4) సంధ్యా సమయంలో మాత్రమే జరుగదు

54. జతపరచండి.

<u>జాబితా-1</u>

ఎటమిన్లు

ఎ) రెటినాల్

బి) ఫిల్లోక్వినోన్

సి) టోకోఫెరాల్

డి) కాల్సిఫెరాల్

<u>జాబితా-2</u>

న్యూనతా వ్యాధులు

1) రక్తం గడ్డకట్టకపోవడం
2) నాడీ సంబంధ సమస్యలు
3) ఎముకలకు సంబంధించిన సమస్యలు
4) దృష్టి సంబంధ సమస్యలు
5) సంతానోత్పత్తి సమస్యలు

సరియైన సమాధానాన్ని గుర్తించండి.

1) ఎ-3, బి-5, సి-2, డి-1
2) ఎ-2, బి-3, సి-1, డి-3
3) ఎ-3, బి-1, సి-5, డి-2
4) ఎ-4, బి-1, సి-5, డి-3

55. కిరణజన్య సంయోగక్రియ సమతుల్య సమీకరణం.

1) $CO_2 + H_2O \xrightarrow[\text{పత్రహరితం}]{\text{సూర్యరశ్మి}} C_6H_{12}O_6 + O_2 + H_2O$

2) $6CO_2 + 6H_2O \xrightarrow[\text{పత్రహరితం}]{\text{సూర్యరశ్మి}} C_6H_{12}O_6 + 6O_2 + 6H_2O$

3) $6CO_2 + 12H_2O \xrightarrow[\text{పత్రహరితం}]{\text{సూర్యరశ్మి}} C_6H_{12}O_6 + 6O_2 + H_2O$

4) $12CO_2 + 6H_2O \xrightarrow[\text{పత్రహరితం}]{\text{సూర్యరశ్మి}} C_6H_{12}O_6 + 6O_2 + 6H_2O$

56. కిరణజన్య సంయోగక్రియను ప్రభావితం చేయనిది.

1) కాంతి తీవ్రత
2) కాంతి వర్ణం
3) $CO_2$ గాఢత
4) $O_2$ గాఢత

Teachingninja.in

57. అవాయు కణ శ్వాసక్రియలో ఏర్పడే అంత్య ఉత్పన్నాలు.
1) ఇథనాల్, నీరు మరియు శక్తి
2) ఇథనాల్, కార్బన్ డయాక్సైడ్ మరియు శక్తి
3) ఇథనాల్ మరియు నీరు
4) ఇథనాల్ మరియు శక్తి

58. వేరు అడ్డుకోతలో కనబడే కింద పేర్కొన్న కణజాలాలను అపకేంద్ర క్రమంలో అమర్చి సమాధానాన్ని గుర్తించండి.
ఎ) బాహ్యచర్మం
బి) వల్కలం
సి) దవ్వ
డి) పరిచక్రం
ఇ) అంతశ్చర్మం
ఎఫ్) నాళికా పుంజాలు
సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
1) సి, ఎఫ్, డి, ఇ, బి, ఎ
2) ఎ, బి, ఇ, డి, ఎఫ్, సి
3) సి, ఎ, బి, ఎఫ్, డి, ఇ
4) బి, ఇ, డి, ఎఫ్, సి, ఎ

59. ఏకదళబీజ కాండంలో నాళికా పుంజాల రకం.
1) వ్యాసార్థ
2) ద్విసహపార్శ్వ
3) సంయుక్త, సంవృత
4) సంయుక్త, వివృత

60. సరైన సజీవ కణజాలాల జతను గుర్తించండి.
1) స్థూలకోణ కణజాలం, దృఢ కణజాలం
2) దృఢ కణజాలం, మృదు కణజాలం
3) విభాజ్య కణజాలం, దారు కణజాలం
4) విభాజ్య కణజాలం, స్థూలకోణ కణజాలం

61. గర్తాలు గల కణజాలాల జతను గుర్తించండి.
ఎ) దృఢ కణజాలం
బి) స్థూలకోణ కణజాలం
సి) మృదు కణజాలం
డి) దారు నాళాలు
సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
1) ఎ మరియు బి
2) ఎ మరియు డి
3) బి మరియు సి
4) సి మరియు డి

62. 'ప్లాస్మోడెస్మాటా'లను కల్గి ఉండే కణాలు.
1) దారు నాళాలు
2) దారు నారలు
3) మృదు కణాలు
4) దృఢ కణాలు

63. సెంట్రోమియర్ ఒక చివరన గల క్రోమోజోమ్ రకం.
1) టీలోసెంట్రిక్
2) ఆక్రోసెంట్రిక్
3) సబ్-మెటాసెంట్రిక్
4) మెటాసెంట్రిక్

64. హైడ్రోలైటిక్ ఎంజైమ్‌లను కల్గి ఉన్న కణాంగం.
1) ప్లాస్టిడ్‌లు
2) రిక్తికలు
3) రైబోజోమ్‌లు
4) లైసోజోమ్‌లు

Teachingninja.in

65. క్రింది వాటిలో సరైన వక్తవ్యాలను గుర్తించండి.
   ఎ) ప్లాస్మా పొర పారగమ్య పొర
   బి) SER లిపిడ్‌ల సంశ్లేషణకు ప్రధాన కేంద్రంగా ఉంటుంది
   సి) పరిపక్వ వృక్ష కణంలో మధ్య పటలిక కణ కవచం యొక్క వెలుపలి పొరగా కన్పిస్తుంది
   డి) హరిత రేణువులు ఆహార పదార్థాలను నిల్వ చేస్తాయి
   సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
   1) ఎ మరియు బి
   2) బి మరియు సి
   3) సి మరియు డి
   4) ఎ మరియు డి

66. కణచక్రంలోని అత్యంత దీర్ఘకాలిక దశ.
   1) అంతర్దశ
   2) ప్రథమ దశ
   3) మధ్య దశ
   4) చలన దశ

67. క్షయకరణ విభజనలో.
   1) కేంద్రక విభజన ఒకసారి, క్రోమోజోమ్‌ల విభజన రెండుసార్లు జరుగుతుంది
   2) కేంద్రక విభజన రెండుసార్లు, క్రోమోజోమ్‌ల విభజన రెండుసార్లు జరుగుతుంది
   3) కేంద్రక విభజన రెండుసార్లు, క్రోమోజోమ్‌ల విభజన ఒకసారి జరుగుతుంది
   4) కేంద్రక విభజన ఒకసారి, క్రోమోజోమ్‌ల విభజన ఒకసారి జరుగుతుంది

68. ఈల్ చేపలు, పీతలు, నత్తలు ఉండే మంచినీటి ఆవరణ వ్యవస్థలోని మండలం.
   1) లిమ్నెటిక్ మండలం
   2) ప్రొఫండల్ మండలం
   3) బెథియల్ మండలం
   4) లిట్టోరల్ మండలం

69. ఈ కింది జీవులను ఆహారపు గొలుసులో సరైన క్రమంలో అమర్చి జవాబును గుర్తించండి.
   ఎ) కప్ప
   బి) గద్ద
   సి) మిడత
   డి) పాము
   ఇ) గడ్డి
   సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
   1) ఇ, ఎ, సి, డి, బి
   2) ఇ, ఎ, డి, సి, బి
   3) సి, ఇ, ఎ, బి, డి
   4) ఇ, సి, ఎ, డి, బి

70. జీవ ద్రవ్యరాశి పిరమిడ్ తలకిందులుగా గల ఆవరణ వ్యవస్థ.
   1) అడవి ఆవరణ వ్యవస్థ
   2) గడ్డి మైదానపు ఆవరణ వ్యవస్థ
   3) మంచినీటి ఆవరణ వ్యవస్థ
   4) వృక్ష ఆవరణ వ్యవస్థ

71. నత్రీకరణ బాక్టీరియాలు.
   1) గాలిలో నైట్రోజన్‌ను నైట్రేట్‌లుగా మారుస్తాయి
   2) నైట్రేట్‌లను నైట్రోజన్‌గా మారుస్తాయి
   3) నైట్రైట్‌లను అమ్మోనియాగా మారుస్తాయి
   4) నైట్రైట్‌లను నైట్రేట్‌లుగా మారుస్తాయి

Teachingninja.in

72. హరిత గృహ వాయువులు.

1) $SO_2, O_2, CO_2$
2) $CO, CO_2, CH_3$
3) $O_3, CH_3, CO$
4) $SO_2, CO_2, CO$

73. 'అయోడిన్'ను దీని నుండి సేకరిస్తారు.

1) జెలిడియం
2) పార్ఫైరా
3) సర్గాజం
4) లామినేరియా

74. లివర్ వర్ట్స్, హార్న్‌వర్ట్‌లు

1) థాలోఫైట్స్
2) బ్రయోఫైట్స్
3) టెరిడోఫైట్స్
4) జిమ్నోస్పెర్మ్స్

75. 'ఆర్కిగోనియాలు' లేని మొక్కలు.

1) ద్విదళ బీజాలు
2) వివృత బీజాలు
3) టెరిడోఫైటలు
4) బ్రయోఫైటలు

76. జతపరచండి.

| మొక్క - 1 | వర్గం - 2 |
|---|---|
| ఎ) గింగో | 1) ఆవృత బీజ మొక్క |
| బి) సెలాజినెల్లా | 2) థాలోఫైటా మొక్క |
| సి) స్ఫాగ్నం | 3) వివృత బీజ మొక్క |
| డి) ఫ్యూకస్ | 4) బ్రయోఫైట్ మొక్క |
| | 5) టెరిడోఫైట్ మొక్క |

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.

1) ఎ-4, బి-5, సి-2, డి-3
2) ఎ-3, బి-5, సి-4, డి-2
3) ఎ-2, బి-5, సి-4, డి-1
4) ఎ-3, బి-4, సి-5, డి-1

77. బ్రయోఫైట్ మొక్కల్లో జీవిత చక్రం.

1) ఏకస్థితిక
2) ద్వయస్థితిక
3) ఏక - ద్వయ స్థితిక
4) ద్వి - ద్వయ స్థితిక

78. కింది వర్గీకరణ ప్రమాణాలను చిన్న ప్రమాణం నుండి అతి పెద్ద ప్రమాణం దిశగా అమర్చి, సరైన జవాబును గుర్తించండి.

ఎ) ప్రజాతి
బి) జాతి
సి) క్రమం
డి) కుటుంబం
ఇ) విభాగం
ఎఫ్) రాజ్యం
జి) తరగతి

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.

1) ఎ, బి, జి, డి, సి, ఎఫ్, ఇ
2) బి, ఎ, జి, డి, సి, ఇ, ఎఫ్
3) ఎఫ్, ఇ, జి, సి, డి, ఎ, బి
4) బి, ఎ, డి, సి, జి, ఇ, ఎఫ్

Teachingninja.in

Teachingninja.in

79. కింది వాటిలో నిజకేంద్రక జీవి.
    1) అజోస్పైరిల్లస్
    2) అజోల్లా
    3) నాస్టాక్
    4) రైజోబియం

80. అండకోశోపరిక పుష్పాలున్న మొక్క.
    1) దోస
    2) చిక్కుడు
    3) మందార
    4) ఉమ్మెత్త

81. 'ఫల దళం' దీనిలో ఉంటుంది.
    1) ఫలం
    2) ఫలాంశం
    3) చిరుఫలం
    4) అండకోశం

82. 'అరటి'లో ఫలం.
    1) అనిషేక ఫలం
    2) అన్నృత ఫలం
    3) సంకలిత ఫలం
    4) సంయోగ ఫలం

83. సాధారణంగా ఆవృత బీజ మొక్కలలో 'పిండకోశం'.
    1) ఒక కణం నుండి అభివృద్ధి చెందుతుంది
    2) మూడు కణాల నుండి అభివృద్ధి చెందుతుంది
    3) ఏడు కణాల నుండి అభివృద్ధి చెందుతుంది
    4) ఎనిమిది కణాల నుండి అభివృద్ధి చెందుతుంది

84. జతపరచండి.

| మొక్క పేరు-1 | ఆల్కలాయిడ్-2 |
|---|---|
| ఎ) క్వినైన్ | 1) దతురా |
| బి) పైరిత్రాయిడ్స్ | 2) రావుల్ఫియా |
| సి) కొకైన్ | 3) సింకోనా |
| డి) స్కోపాలమైన్ | 4) పెపావర్ |
| | 5) క్రైసాంథియా |

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
    1) ఎ-3, బి-5, సి-4, డి-2
    2) ఎ-5, బి-4, సి-1, డి-3
    3) ఎ-3, బి-5, సి-4, డి-1
    4) ఎ-3, బి-1, సి-5, డి-2

85. జీర్ణాశయంలోని కైమను పేగులోకి పంపుటను నియంత్రించునది.
    1) హృదయ (హార్దిక) సంవరణి
    2) ఓడి సంవరణి
    3) జఠర సంవరణి
    4) గ్లిస్సన్స్ సంవరణి

Teachingninja.in

86. శ్వాసక్రియా రేటును నియంత్రించు మెదడు భాగం.

1) పాన్స్
2) మజ్జా ముఖం
3) ద్వార గోర్థము
4) మస్తిష్కార్థ గోళాలు

87. వివృత రక్తప్రసరణను ప్రదర్శించునది.

1) ఆంఫియాక్సస్
2) చేప
3) ఆక్టోపస్
4) బొద్దింక

88. ఈ కింది వానిని జతపరచుము.

లిస్ట్-1

ఎ) భౌమ సకశేరుకాలు
బి) అనెలిడా
సి) ఇకైనోడర్మేటా
డి) మొలస్కా


లిస్ట్-2

1) నెఫ్రిడియా
2) మెటా నెఫ్రిడియా
3) మూత్రపిండాలు
4) జల ప్రసరణ వ్యవస్థ

సరియైన ఐచ్ఛికమును ఎంచుకొనుము.

1) ఎ-4, బి-3 సి-2 డి-1
2) ఎ-2, బి-4 సి-3 డి-1
3) ఎ-3, బి-1 సి-4 డి-2
4) ఎ-3, బి-1 సి-2 డి-4

89.




పై పటములో x మరియు y లను గుర్తించుము.

1) x = అభివాహి నాడులు, y = అపవాహి నాడులు
2) x = అపవాహి నాడులు, y = అభివాహి నాడులు
3) x మరియు y అపవాహి నాడులు
4) x మరియు y అభివాహి నాడులు

90. పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన కింది వాఖ్యలను పరిగణించుము.

ఎ) శుక్ర నాళికలు (Vas efferentia) శుక్రోత్పాదక నాళికల నుండి శుక్ర కణాలను గ్రహించును
బి) శుక్రోత్పాదక నాళికలన్నీ కలిసి ఎపిడిడైమిస్‌ను ఏర్పరచును
సి) ఎపిడిడైమిస్‌లో శుక్రకణాలు తాత్కాలికంగా నిలువ ఉండును
డి) శుక్ర కణాలు శుక్రవాహిక ద్వారా శుక్ర గ్రాహికల లోనికి చేరును

సరియైన ఐచ్ఛికమును ఎంచుకొనుము.

1) ఎ, బి మరియు డి మాత్రమే
2) ఎ, సి మరియు డి మాత్రమే
3) ఎ, బి మరియు సి మాత్రమే
4) బి, సి మరియు డి మాత్రమే

Teachingninja.in

91. కింది ఏ విటమిన్ల లోపం వల్ల అనీమియా ఏర్పడును?
   1) రెటినాల్, కాల్సిఫెరాల్, టోకోఫెరాల్
   2) పాంటో థెనికామ్లం, బయోటిన్, ఆస్కార్బికామ్లం
   3) పైరిడాక్సిన్, సయనో కొబాలమిన్, ఫోలిక్ యాసిడ్
   4) థయమిన్, రైబోఫ్లేవిన్, నియాసిన్

92. కంటి నిర్మాణానికి సంబంధించి ఈ కింది వాటిని జతపరుచుము.

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| ఎ) శుక్ల పటలం | 1) ఫోవియా |
| బి) కంటిపాప | 2) శంఖువులు |
| సి) నేత్ర పటలం | 3) రక్త పటలం |
| డి) మాక్యులా | 4) దృఢస్తరం |

   సరియైన ఐచ్ఛికమును ఎంచుకొనుము.
   1) ఎ-4, బి-3 సి-1 డి-2
   2) ఎ-4, బి-3 సి-2 డి-1
   3) ఎ-3, బి-1 సి-2 డి-4
   4) ఎ-3, బి-2 సి-4 డి-1

93. ఈ కింది వానిలో చెవికి సంబంధించిన దానిని గుర్తించుము.
   1) శుక్ల పటలం, కాచావత్ కక్ష్య, ఫోవియా
   2) పిన్నా, సెరుమినస్ గ్రంథులు, అస్థిగహనం
   3) సూక్ష్మాంకురాలు, ఉమామి, హచింగ్
   4) కార్నియం పొర, మాల్పీజియన్ పొర, గ్రాన్యులార్ పొర

94. జంతు ప్రజననం ప్రయోజనాలకు సంబంధించిన ఈ కింది వాక్యములను పరిగణించుము.
   ఎ) రోగ నిరోధకత
   బి) శీఘ్ర పెరుగుదల
   సి) ఎక్కువ మేత
   డి) ఆలస్యంగా పరిణతి చెందుట
   సరియైన ఐచ్ఛికమును ఎంచుకొనుము.
   1) ఎ & బి
   2) సి & డి
   3) ఎ & డి
   4) బి & సి

95. ఏక స్థితిక ఫలవంత జీవి.
   1) రాణి మరియు శ్రామిక ఈగలు
   2) రాణి ఈగ
   3) డ్రోన్స్
   4) శ్రామిక ఈగలు

96. చర్మంలోని వివిధ స్తరాలను వెలుపలి నుండి లోపలికి సరియైన వరుస క్రమంలో అమర్చిన దానిని ఎంచుకొనుము.
   ఎ) మాల్పీజియన్ పొర
   బి) అంతఃశ్చర్మం
   సి) గ్రాన్యులార్ పొర
   డి) కార్నియా పొర
   సరియైన ఐచ్ఛికమును ఎంచుకొనుము.
   1) డి, సి, ఎ, బి
   2) సి, ఎ, బి, డి
   3) ఎ, బి, డి, సి
   4) బి, డి, ఎ, సి

Teachingninja.in

97. మంచి రక్తం ప్రవహించు రక్తనాళాలు.
1) పుప్పుస ధమని, దైహిక చాపం 2) పుప్పుస ధమని, మహా సిరలు
3) పుప్పుస సిర, మహా సిరలు 4) పుప్పుస సిర, దైహిక చాపం

98. స్వయంచోదిత నాడీవ్యవస్థకు సంబంధించిన సరియైన జతలను ఎంచుకొనుము.

| లిస్ట్-1 సహానుభూత | | లిస్ట్-2 సహ సహానుభూత |
| --- | --- | --- |
| ఎ) కనుపాప పెద్దది కావడం | — | కనుపాప యధాస్థితికి రావడం |
| బి) లైంగికావయవాల ఉత్తేజాన్ని తగ్గించడం | — | లైంగికావయవాల ఉత్తేజాన్ని పెంచడం |
| సి) మూత్రాశయం సంకోచించటం | — | మూత్రాశయం సడలటం |
| డి) రక్త పీడనాన్ని తగ్గించడం | — | రక్త పీడనాన్ని పెంచడం |

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
1) ఎ & బి 2) సి & డి 3) ఎ & డి 4) బి & సి

99. కింది వాటిలో మిశ్రమ స్వభావం కల్గిన కపాల నాడులను గుర్తించుము.
1) ఘ్రాణనాడి, శ్రవణ నాడి, దృక్ నాడి
2) నేత్రీయ చాలక నాడి, అనుభూత నాడి, అబ్డుసెన్స్ నాడి
3) త్రిధార నాడి, ఆస్య నాడి, జిహ్వాగ్రసని నాడి
4) జిహ్వాధో నాడి, కోశేరు అనుబంధ నాడి, శ్రవణ నాడి

100. సెరీకల్చర్ (పట్టు పరిశ్రమ)కు సంబంధించిన కింది ప్రకటనలు పరిగణనలోకి తీసుకొని సరియైన ప్రకటనలను ఎంచుకొనుము.
ఎ) పట్టు మాత్‌లను అమ్ము కేంద్రాలను 'గ్రైనేజెస్' అంటారు
బి) పెద్ద పరిమాణంలో ఉన్న పట్టు పురుగులను చేర్చు వెదురు చట్రములను కకునేజ్‌లు అంటారు
సి) కకూన్‌లో ఉన్న లార్వాలను చంపుటను రీలింగ్ అంటారు
డి) పట్టు దారాన్ని ఏర్పరచు ప్రొటీన్లు సెరిసిన్ మరియు ఫ్రాంబిన్
సరియైన ఐచ్ఛికమును ఎన్నుకొనుము.
1) సి & డి 2) ఎ & బి 3) బి & సి 4) ఎ & డి

101. కింది వానిలో శిలీంధ్రం కానిది.
1) పెన్సిలియం 2) బ్రెడ్ మోల్డ్ 3) స్పైరులినా 4) ఆస్పర్జిల్లస్

102. కింది వానిని జతపరుచుము.

| లిస్ట్-1 | లిస్ట్-2 |
| --- | --- |
| ఎ) కణ కేంద్రకం | 1) లీవెన్ హాక్ |
| బి) సంయుక్త సూక్ష్మదర్శిని | 2) రాబర్ట్ బ్రౌన్ |
| సి) సూక్ష్మజీవుల ఆవిష్కరణ | 3) జకారస్ జాన్సన్ |
| డి) బాక్టీరియా | 4) హక్సలే |
| | 5) బాసిల్లస్ |

సరియైన ఐచ్ఛికమును ఎంచుకొనుము.
1) ఎ-2, బి-4 సి-1 డి-3 2) ఎ-2, బి-3 సి-4 డి-1
3) ఎ-2, బి-3 సి-1 డి-4 4) ఎ-2, బి-3 సి-1 డి-5

Teachingninja.in
Teachingninja.in

103. కింది వానిలో తప్పు జతను గుర్తించుము.
1) గజ్జి క్రిమి - స్కాబిస్
2) సూక్ష్మజీవులను మరిగించుట ద్వారా చంపుట - లాజరో స్పాల్లాంజని
3) క్రిమి సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది - లూయిస్ పాశ్చర్
4) మశూచి టీకా - జోనస్ సాక్

104. మానవుని శరీరంలో కింది అంతఃస్రావ గ్రంథుల స్థానాలను పైనుండి కిందికి వరుస క్రమంలో అమర్చుము.
ఎ) అధివృక్క గ్రంథి
బి) పీనియల్ దేహం
సి) థైరాయిడ్ గ్రంథి
డి) పిట్యూటరీ గ్రంథి

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
1) డి, సి, ఎ, బి
2) బి, డి, సి, ఎ
3) సి, డి, ఎ, బి
4) డి, ఎ, బి, సి

105. జీర్ణనాళం పొడవు మరియు పోషణ విధానమునకు గల సంబంధం.
1) శాఖాహారులలో పొడవుగాను, మాంసాహారులలో పొట్టిగాను ఉండును
2) శాఖాహారులలో పొట్టిగాను, మాంసాహారులలో పొడవుగాను ఉండును
3) శాఖాహారులు మరియు మాంసాహారులలో పొట్టిగా ఉండును
4) శాఖాహారులు మరియు మాంసాహారులలో పొడవుగా ఉండును

106. ఈ కింది వానిలో సరియైన ప్రవచనములను ఎన్నుకొనుము.
ఎ) చీమలు 'హనీ డ్యూ' అనే పదార్థం కోసం ఏఫిడ్స్‌ను పెంచును
బి) బొద్దింకలు, గుడ్లగూబలు, గబ్బిలాలు, పశువులు - నిశాచరులు
సి) కుక్కలు వాసనతో, గద్దలు దృష్టితో, గబ్బిలాలు వినికిడితో ఆహారాన్ని పసిగట్టును
డి) మానవులు, బొద్దింకలు, సింహం, పులి - ఉభయాహారులు

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
1) బి & సి
2) ఎ & బి
3) బి & డి
4) ఎ & సి

107. కింది వానిలో ఏది సరియైనది కాదు?
1) ధనాత్మక ప్రకృతి వరణ ఒత్తిడి విలుప్తమునకు దారితీయును
2) శీతల పరిసరాలలో నివసించు ధ్రువపు ఎలుగుబంటు మందమైన బొచ్చు కలిగి ఉండును
3) శీతల ప్రాంతంలో జీవించు కీటకాలు వాటి రక్తంలో గ్లిజరాల్ వంటి ప్రతిశీతలీకరణిని కలిగి ఉండును
4) శీతల రక్త జీవులు ఉష్ణోగ్రత అనువర్తితకారులు

Teachingninja.in

108. ఈ కింది వాటిని జతపరుచుము.

లిస్ట్-1
ఎ) కండరాన్ని ఎముకకు కలుపునది
బి) రెండు ఎముకలను కలుపునది
సి) కటి వలయం ఎముకలతో ఏర్పడినది
డి) భుజ కీలు

లిస్ట్-2
1) బంతిగిన్నె కీలు
2) టెండాన్
3) మడతబందు కీలు
4) స్నాయువు
5) శ్రోణి మేఖలం

సరియైన ఐచ్ఛికమును ఎంచుకొనుము.
1) ఎ-2, బి-3 సి-4 డి-5
2) ఎ-1, బి-2 సి-3 డి-4
3) ఎ-2, బి-4 సి-5 డి-1
4) ఎ-3, బి-4 సి-5 డి-1

109. శ్వాస వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని కింది వాటిలో సరికాని దానిని ఎంచుకోనుము.
1) కుల్యా వ్యవస్థ — పొరిఫెరా
2) కంకాళాంగాలు — మొలస్కా
3) పుస్తకాకార ఊపిరితిత్తులు — ఆర్థ్రోపోడా
4) హరిత గ్రంథి — అనెలిడా

110. స్వరపేటికకు సంబంధించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ వాక్యాలను పరిశీలించుము.
ఎ) స్వరపేటికలోని మృదులాస్థుల సంఖ్య 9
బి) థైరాయిడ్ మృదులాస్థి మిగతా వాటికన్నా చిన్నది
సి) ఆడమ్స్ ఆపిల్ స్వరపేటిక పాక్షిక పెరుగుదల వలన ఏర్పడును
డి) థైరాయిడ్ మృదులాస్థి పెరుగుట వలన ఆడమ్స్ ఆపిల్ ఏర్పడును

సరియైన ఐచ్ఛికమును ఎంచుకొనుము.
1) ఎ, బి & సి 2) ఎ, సి & డి 3) బి, సి & డి 4) బి & సి

111. జాతీయ పార్కులకు సంబంధించి సరికానిది ఏది?
1) వన్యజాతి జీవులను వాటి సహజమైన ఆవాసంలో సంరక్షించే ప్రదేశాలు
2) ఈ ప్రదేశంలో మానవ కార్యకలాపాలను పరిమితంగా అనుమతిస్తారు
3) ఈ ప్రదేశంలో పశువులు గడ్డి మేయటాన్ని నిషేధిస్తారు
4) జాతీయ పార్కుకు ఉదాహరణ జిమ్ కార్బెట్ జాతీయపార్కు - నైనిటాల్, ఉత్తరాఖండ్

112. ఈ కింది వానిని జతపరుచుము.

లిస్ట్-1
ఎ) కిన్నెరసాని జంతు సంరక్షణ కేంద్రం
బి) ప్రాణహిత జంతు సంరక్షణ కేంద్రం
సి) పాకాల జంతు సంరక్షణ కేంద్రం
డి) అక్షర ఉజ్వల పార్కు

లిస్ట్-2
1) కరీంనగర్
2) వరంగల్
3) ఆదిలాబాద్
4) ఖమ్మం
5) మహబూబ్‌నగర్

సరియైన ఐచ్ఛికమును ఎంచుకొనుము.
1) ఎ-4, బి-3 సి-2 డి-1
2) ఎ-1, బి-3 సి-2 డి-5
3) ఎ-4, బి-3 సి-5 డి-2
4) ఎ-2, బి-5 సి-4 డి-3

Teachingninja.in

113. ఆహార శృంఖలకు సంబంధించి సరికాని అంశాన్ని ఎంచుకొనుము.
1) ఆహార శృంఖల అను పదమును ప్రతిపాదించినది ఓడమ్
2) ఆహార శృంఖలలో శక్తి ప్రసరణ ఏకదిశాయుతంగా జరుగును
3) ఒక పోషణ స్థాయి నుండి తర్వాత పోషణస్థాయికి బదిలీ అయ్యే శక్తి పరిమాణం సుమారు 10%
4) విచ్ఛిన్నకారులను సూక్ష్మవినియోగదారులు అంటారు

114. అంతర్గ్రజననం ప్రయోజనాలను పరిగణించుము.
ఎ) సమయుగ్మజతను పెంచును
బి) ప్రకృతివరణం తొలగించే హానికర అంతర్గత జన్యువులను వాటి దృశ్య రూపాలను బహిర్గతపరచవచ్చు
సి) మేలురకపు జన్యువులను సంచితం చేయుటకు, అనుయుక్తం కాని జన్యువులను తొలగించడానికి సహాయపడును
డి) అంతర్గ్రజనన మాంద్యం ఏర్పడును

సరియైన వాక్యములను ఎంచుకొనుము.
1) బి & సి 2) సి & డి 3) ఎ & సి 4) ఎ & బి

115. ఇంధనాలను మండించుట ద్వారా ఏర్పడే గాలిలో పరిశ్రమల నుండి వెలువడుతున్న పొగలో మరియు వాహనాల పొగలో ఉండే ప్రధాన గాలి కాలుష్య కారకం ఏది?
1) $NO_2$ 2) $CO_2$ 3) $CO$ 4) $SO_2$

116. వ్యాధులు మరియు వ్యాధి జనకాలకు చెందిన కింది జతలను పరిగణించుము.
ఎ) వైరస్‌ల వల్ల కలుగు వ్యాధులు - జలుబు, ఇన్‌ఫ్లుయంజా, డెంగ్యూ, టైఫాయిడ్
బి) బాక్టీరియా వల్ల కలిగే వ్యాధులు - కలరా, క్షయ, ఆంత్రాక్స్
సి) ప్రోటోజోవన్ల వల్ల కలుగు వ్యాధులు - మలేరియా, కాలా అజార్
డి) హెల్మింథ్‌ల వల్ల కలుగు వ్యాధులు - బోదకాలు, ఎయిడ్స్

సరియైన జత ఎంచుకొనుము.
1) ఎ & బి 2) ఎ & డి 3) బి & సి 4) సి & డి

117. కింది వాటిలో కేంద్రక రహిత నిజకేంద్రక కణాలను గుర్తించుము.
1) సయనో బాక్టీరియా
2) క్షీరదాల ఎర్రరక్త కణాలు, మొక్కల పోషక కణజాలంలోని చాలనీ నాళాలు
3) వైరస్‌లు
4) శిలీంధ్రాలు

118. కింది వాటిని సరళము నుండి సంక్లిష్టం వైపు క్రమంలో అమర్చుము.
ఎ) బహుకణ, కణజాల రహిత జీవి
బి) పూర్వ కేంద్రక జీవి
సి) కణజాల స్థాయి జీవి
డి) నిజ కేంద్రక, ఏకకణ జీవి

సరియైన ఐచ్ఛికాలను ఎంచుకొనుము.
1) బి, డి, ఎ, సి
2) డి, ఎ, సి, బి
3) ఎ, సి, బి, డి
4) సి, బి, డి, ఎ

Teachingninja.in

119. శల్కల ఉపకళ కలిగిన అవయవాలను గుర్తించుము.
1) గుండె, మూత్రపిండము
2) స్రావక గ్రంథులు, శోషణ స్థలాలు
3) మూత్ర నాళాలు, లాలాజల గ్రంథులు
4) అన్నవాహిక, నోటి లోపలి పొరలు, రక్త నాళాలు

120. ప్లాస్మా త్వచం ద్వారా పదార్థాల రవాణాకు సంబంధించి ఈ కింది వానిని జతపరుచుము.

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| ఎ) అపారగమ్యత | 1) ద్రావణిని మాత్రమే అనుమతించును |
| బి) పారగమ్యత | 2) పదార్థాలను తన ద్వారా అనుమతించదు |
| సి) విచక్షణాస్తరం | 3) కొన్ని పదార్థాలనే తన ద్వారా అనుమతించును |
| డి) పాక్షిక పారగమ్యత | 4) ద్రావితం మరియు ద్రావణిని అనుమతించును |

సరియైన ఐచ్ఛికమును ఎంచుకొనుము.
1) ఎ-4, బి-3 సి-1 డి-2
2) ఎ-3, బి-4 సి-2 డి-1
3) ఎ-2, బి-4 సి-3 డి-1
4) ఎ-2, బి-4 సి-1 డి-3

121. వర్గీకరణకు సంబంధించి సరికాని జతను గుర్తించుము.
1) కెవాలియర్ - స్మిత్: 6 రాజ్యాలు : బాక్టీరియా, ప్రోటోజోవా, క్రోమిస్టా, ప్లాంటే, ఫంగై, అనిమేలియా
2) లిన్నెయస్: 3 రాజ్యాలు : ప్రొటిస్టా, ప్లాంటే, అనిమేలియా
3) విట్టేకర్: 5 రాజ్యాలు : మొనిరా, ప్రొటిస్టా, ప్లాంటే, ఫంగై, అనిమేలియా
4) చాటన్: 2 సామ్రాజ్యాలు: కేంద్రకపూర్వ జీవులు, నిజకేంద్రక జీవులు

122. ఈ కింది వానిని జతపరుచుము.

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| ఎ) రోమాలు, ఉష్ణరక్త, శిశూత్పాదకాలు | 1) పక్షులు |
| బి) ఈకలు, ఉష్ణరక్త, అండోత్పాదకాలు | 2) ఉభయచరాలు |
| సి) పొలుసులు, శీతలరక్త, అండోత్పాదకాలు | 3) సరీసృపాలు |
| డి) నగ్న చర్మం, శీతలరక్త, అండోత్పాదకాలు | 4) క్షీరదాలు |

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
1) ఎ-4, బి-1 సి-3 డి-2
2) ఎ-4, బి-2 సి-3 డి-1
3) ఎ-3, బి-4 సి-1 డి-2
4) ఎ-2, బి-3 సి-4 డి-1

3. ఈ కింది వానిలో చర్మవ్యాధి కానిది.
1) పొంగు, ఆటలమ్మ 2) కుష్టు 3) బొల్లి 4) గ్లకోమా

. జీవుల అనుకూలనాలకు సంబంధించిన జతలను పరిశీలింపుము.
ఎ) మంచినీటి అనుకూలనాలు - ఎండాస్మాసిస్, లవణ శోషణ క్లోరైడ్ కణాలు కోశీభవనం
బి) సముద్రనీటి అనుకూలనాలు - ఎగ్జాస్మాసిస్, లవణ స్రావ క్లోరైడ్ కణాలు
సి) ఉప్పునీటి కయ్యలు - జీవక్రియాజలం, కంగారు ఎలుక
డి) ఎడారి అనుకూలనాలు - యూరీహాలైన్, వలస
సరియైన జతలను ఎన్నుకొనుము
1) ఎ & డి 2) బి & సి 3) ఎ & బి 4) సి & డి

Teachingninja.in

125. తృతీయ వినియోగదారులు 13.8 పిపిఎం
↑
ద్వితీయ వినియోగదారులు 2.07 పిపిఎం
↑
ప్రథమ వినియోగదారులు 0.23 పిపిఎం
↑
ఉత్పత్తిదారులు 0.04 పిపిఎం

పై పటము దీనిని సూచించును.

1) జీవ ఇంధనం (బయో ఫ్యూయల్)
2) జైవ విచ్ఛిన్నత (బయో డిగ్రెడేషన్)
3) జైవిక నివరణీకరణ (బయో రిమెడియేషన్)
4) జైవిక వ్యవస్థాపనం (బయో మాగ్నిఫికేషన్)

126. కింది వానిని కాలమానం ప్రకారం అమర్చండి.

ఎ) క్యోటో ప్రోటోకాల్
బి) మాంట్రియల్ ప్రోటోకాల్
సి) నేషనల్ ఫారెస్ట్ పాలసీ
డి) చిప్కో ఉద్యమం

ఆరోహణ క్రమంలో ఉన్న ఐచ్ఛికంను ఎంచుకొనుము.

1) బి, సి, ఎ, డి
2) డి, బి, సి, ఎ
3) సి, డి, ఎ, బి
4) ఎ, బి, సి, డి

127. శరీర బరువు హృదయ స్పందన రేటుకు మరియు గుండె బరువు - హృదయ స్పందన రేటుకు మధ్య గల సంబంధం.

ఎ) శరీర బరువుకు హృదయ స్పందన రేటు అనులోమానుపాతంలో ఉండును
బి) శరీర బరువుకు హృదయ స్పందన రేటు విలోమానుపాతంలో ఉండును
సి) గుండె బరువుకు హృదయ స్పందన రేటు అనులోమానుపాతంలో ఉండును
డి) గుండె బరువుకు హృదయ స్పందన రేటు విలోమానుపాతంలో ఉండును

సరియైన వాక్యాలను గుర్తించండి.

1) ఎ మరియు సి
2) ఎ మరియు డి
3) బి మరియు డి
4) బి మరియు సి

128. జతపరుచుము.

| లిస్ట్-1 (జీవి) | లిస్ట్-2 (డింభకము) |
|---|---|
| ఎ) ఎంటమీబా | 1) 3వ దశ మైక్రోఫైలేరియా డింభకము |
| బి) ప్లాస్మోడియం | 2) 2వ దశ రాబ్డిటి ఫామ్ డింభకము |
| సి) ఆస్కారిస్ | 3) స్పోరో జాయిట్ |
| డి) ఉచరేరియా | 4) చతుష్కేంద్రక దశ |

సరియైన ఐచ్ఛికంను ఎంచుకొనుము.

1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-1, బి-2, సి-3, డి-4

Teachingninja.in

129. జీవశాస్త్ర లక్షణాలలో ఒకటి కానిది.
1) ఇది ఒక ప్రక్రియ
2) ఇది ఒక ఉత్పత్తి
3) ఇది శాస్త్రీయ వైఖరిని పెంపొందిస్తుంది
4) జీవశాస్త్ర వాస్తవికతలన్నీ మార్పుకు వీలుకానివి

130. జీవశాస్త్ర ప్రక్రియ కానిది.
1) నిశితంగా పరిశీలించటం
2) కచ్చితంగా మాపనం చేయటం
3) పురాతన గ్రంథాల్లోని విషయాలను యథాతథంగా విశ్వసించడం
4) ప్రయోగ నిర్వహణ ద్వారా నిర్ధారణకు రావటం

131. "ఒక విద్యార్థి ఒక పూల తోటలోని వివిధ రకాల పువ్వులను వాటి రంగులను చూసి ఆనంద పరవశుడైనాడు". ఇది ఏ విలువకు సంబంధించినది.
1) సాంస్కృతిక విలువ
2) సౌందర్యాత్మక విలువ
3) నైతిక విలువ
4) వృత్తిపరమైన విలువ

132. విద్యా లక్ష్యాల లక్షణాలలో ఒకటి కానిది.
1) విద్యార్థులు ఉపాధ్యాయుని సహాయంతో మాత్రమే సాధించగలిగేవిగా ఉండాలి
2) విద్యార్థుల ప్రవర్తనలో తీసుకురావలసిన మార్పును సూచించేవిగా ఉండాలి
3) నిర్ధారిత కాలపరిమితిలో సాధించగలిగేవిగా ఉండాలి
4) మూల్యాంకన చేయగల్గేదిగా ఉండాలి

133. ఇది లక్ష్యాల ప్రయోజనాలలో ఒకటి కాదు.
1) విద్యార్థులలో వాంఛిత ప్రవర్తనా మార్పులను తెలియచేస్తాయి
2) బోధనాభ్యసన అనుభవాలను రూపొందించడంలో ఉపయోగపడతాయి
3) అభ్యసన ఫలితాలను మూల్యాంకనం చేయడానికి ఉపయోగపడతాయి
4) విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఉపయోగపడతాయి

134. జ్ఞానాత్మక రంగానికి సంబంధించిన ఈ లక్ష్యాలను సరళత నుండి క్లిష్టత క్రమంలో అమర్చి, సరియైన జవాబును గుర్తించండి.
ఎ) జ్ఞానం
బి) అవగాహన
సి) మూల్యాంకనం
డి) సంశ్లేషణ
ఇ) వినియోగం
ఎఫ్) విశ్లేషణ

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.
1) బి, ఎ, ఇ, డి, ఎఫ్, సి
2) ఎ, బి, ఇ, ఎఫ్, డి, సి
3) బి, ఎ, డి, ఇ, సి, ఎఫ్
4) ఎ, బి, ఎఫ్, డి, సి, ఇ

135. ఇది జీవశాస్త్రానికి సంబంధించిన శాఖ కాదు.
1) వైద్యశాస్త్రం
2) జన్యుశాస్త్రం
3) శిలాజశాస్త్రం
4) భూ భౌతిక శాస్త్రం

136. స్పష్టీకరణల లక్షణాలలో ఒకటి కానిది.
1) ప్రతి స్పష్టీకరణ ఏక ప్రవర్తనా మార్పు యొక్క సాధననే సూచించాలి
2) ప్రతి విద్యార్థి విడిగా సాధించేదిగా ఉండాలి. జట్టును సూచించరాదు
3) మార్కులు సాధించడానికి ఉపయోగపడేదిగా ఉండాలి
4) స్పష్టీకరణ లక్షిత విద్యార్థి సాధించగలిగేదిగా ఉండాలి

Teachingninja.in

137. ఇవ్వబడిన దత్తాంశాల ఆధారంగా పరికల్పనను రూపొందించడం ఈ లక్ష్యానికి సంబంధించినది.

1) అవగాహన 2) వినియోగం 3) అనక్తులు 4) వైఖరులు

138. వైద్యశాస్త్ర పితామహునిగా పేరుగాంచినవారు.

1) అరిస్టాటిల్ 2) లూయీపాశ్చర్ 3) సోక్రటీస్ 4) హిప్పోక్రటీస్

139. బోధనానంతర స్వీయ మూల్యాంకనకు సంబంధించని అంశం.

1) విద్యార్థులను నిశ్శబ్దంగా ఉంచానా?
2) విద్యార్థులను సక్రమంగా ఉన్ముఖీకరించానా?
3) నిర్దిష్టమైన ప్రశ్నలను స్పష్టంగా అడిగానా?
4) విద్యార్థులను ప్రశ్నించడానికి ప్రేరేపించానా?

140. ఉపన్యాస పద్ధతికి సంబంధించిన అనుచిత వ్యాఖ్య.

1) ఏదైనా విషయానికి సంబంధించి అదనపు సమాచారాన్ని తెలియచేయడానికి అనువైనది
2) శాస్త్రవేత్తల జీవిత విశేషాలను గురించి వివరించడానికి అనువైనది
3) అనుభవ పూర్వక జ్ఞాన సముపార్జనకు అత్యంత అనువైనది
4) పాఠంలోని ముఖ్యమైన అంశాలను పీరియడ్ ప్రారంభంలో గాని, చివరన గాని చెప్పడానికి అనువైనది

141. జతపరచి, సరైన జవాబును గుర్తించండి.

| జాబితా-1 | జాబితా- 2 |
|---|---|
| ఎ) వైద్యశాస్త్రం | 1) నాగార్జునుడు |
| బి) ఖగోళశాస్త్రం | 2) థియోఫ్రాస్టస్ |
| సి) గణితశాస్త్రం | 3) చరకుడు |
| డి) రసాయన శాస్త్రం | 4) ఆర్యభట్ట |
| | 5) గెలీలియో |

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.

1) ఎ-2, బి-1, సి-5, డి-3
2) ఎ-3, బి-5, సి-4, డి-1
3) ఎ-1, బి-2, సి-4, డి-5
4) ఎ-3, బి-5, సి-1, డి-4

142. ప్రదర్శనా పద్ధతికి సంబంధించి అవాస్తవమైన వ్యాఖ్య.

1) ప్రయోగాన్ని ఎత్తయిన బల్లపై బాగా వెలుతురు పడేట్టుగా అమర్చాలి
2) ప్రయోగానికి సంబంధించిన పరికరాలు వీలైనంత పెద్దవిగా ఉండాలి
3) ముందుగానే ప్రయోగాన్ని చేసి చూసుకోవాల
4) విద్యార్థులను ప్రయోగ పరికరాలను, సామగ్రిని తాకనీయరాదు

143. అన్వేషణా పద్ధతి యొక్క లక్షణాలలో ఒకటి కానిది.

1) ఈ పద్ధతిలో ప్రతి విద్యార్థి వ్యక్తిగతంగా పాల్గొంటాడు
2) ఈ పద్ధతిలో ప్రతి విద్యార్థి స్వతంత్రంగా ఆలోచిస్తాడు
3) ఈ పద్ధతిలో ప్రతి విద్యార్థి సొంతంగా కృషిచేస్తాడు
4) ఈ పద్ధతిలో విద్యార్థుల సాధనను మూల్యాంకనం చేయడం సులభం

Teachingninja.in

144. వైజ్ఞానిక పద్ధతిలోని సోపానాలను సరియైన క్రమంలో అమర్చి జవాబును గుర్తించండి.

ఎ) సమస్యను నిర్వచించడం

బి) సమస్యను గుర్తించడం

సి) పరికల్పనను రూపొందించడం

డి) దత్తాంశాలను సేకరించడం

ఇ) పరికల్పనను ప్రయోగాత్మకంగా పరిశీలించడం

ఎఫ్) ప్రయోగ ఫలితాల ఆధారంగా సిద్ధాంతాలను రూపొందించడం

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.

1) బి, ఎ, డి, సి, ఇ, ఎఫ్

2) ఎ, బి, సి, డి, ఎఫ్, ఇ

3) బి, డి, ఎ, ఇ, సి, ఎఫ్

4) బి, ఎ, సి, ఎఫ్ ఇ, డి

145. 'ప్రకల్పనా పద్ధతి'కి సంబంధించి అవాస్తవమైన వాక్యం.

1) ఆచరణ ద్వారా విద్యార్థుల అభ్యసనం జరుగుతుంది

2) ఇది వ్యయంతో కూడిన పద్ధతి

3) ఈ పద్ధతికి అనుగుణంగా రాయబడిన పాఠ్య పుస్తకాలు విరివిగా అందుబాటులో ఉన్నాయి

4) ఈ పద్ధతి అన్ని పాఠ్యాంశాలను బోధించడానికి అనువైనది కాదు

146. ఆగమన పద్ధతిలో జరిగేది.

1) ప్రత్యేక అంశాల నుండి సాధారణ అంశాలను తెలుసుకోవడం

2) సాధారణ సిద్ధాంతాల ఆధారంగా ప్రత్యేకాంశాల్ని వివరించడం

3) ఒక అంశానికి సంబంధించిన సొంత ఉదాహరణలివ్వడం

4) ఇది స్మృతికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే పద్ధతి

147. వార్షిక ప్రణాళిక రూపొందించడంలో పరిగణించవలసిన అంశం కానిది ఏది?

1) ఆ సంవత్సరంలో సాధించవలసిన విద్యా లక్ష్యాలు

2) ఆ సంవత్సరంలో గల మొత్తం రోజుల సంఖ్య

3) ఆ సంవత్సరంలో లభించే మొత్తం పీరియడ్‌ల సంఖ్య

4) అందుబాటులో గల భౌతిక, మానవ వనరులు

148. ఇది పాఠ్య పథక ప్రయోజనాలలో ఒకటి కాదు.

1) ఉపాధ్యాయుడు తాను ఏర్పరచిన లక్ష్యాలకు అనుగుణంగా బోధనా సన్నివేశాలను, సామగ్రిని రూపకల్పన చేసుకోగల్గుతాడు

2) బోధనాంశాలను విద్యార్థుల మానసిక వికాసస్థాయి కనుగుణంగా బోధించగలడు

3) ఉపాధ్యాయునిలో భద్రతా భావం, ఆత్మవిశ్వాసం కలుగుతుంది

4) పాఠ్య పథక రూపకల్పనను తక్కువ సమయంలో వేగంగా తయారుచేయవచ్చు

149. బోధోపకరణాల లక్షణాలను సంబంధించి అనుచితమైన వ్యాఖ్య

1) ఇవి ఉపాధ్యాయుని బోధనను ప్రభావంతం చేస్తాయి

2) ఇవి విద్యార్థులకు అంశాల్ని సులభంగా అర్థం చేసుకోడానికి దోహదపడతాయి

3) ఇవి విద్యార్థుల హస్త నైపుణ్యాలను పెంపొందించడానికి తోడ్పతాయి

4) ఇవి విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తిస్తాయి

Teachingninja.in

150. సరియైన 'జతను' గుర్తించండి.

ఎ) దృశ్యోపకరణములు — బులిటెన్ బోర్డు : ఫిల్మ్‌స్ట్రిప్

బి) శ్రవ్యోపకరణములు — రేడియో, ఓహెచ్‌పి

సి) శ్రవ్య - దృశ్యోపకరణాలు — శబ్ద చలన చిత్రాలు : పిపిటి - స్లైడ్‌లు

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.

1) ఎ మాత్రమే
2) బి మాత్రమే
3) ఎ మరియు బి
4) బి మరియు సి

151. ఒక విషయాన్ని తీసుకొని కింది తరగతిలో సూక్ష్మంగా ఆ పై తరగతిలో అదే విషయానికి సంబంధించిన మరికొన్ని ఆపై సంవత్సరం మరిన్ని విషయాలు బోధించేవిధంగా రూపొందించే విద్యా ప్రణాళిక వ్యవస్థీకరణ విధానం.

1) అంశాల పద్ధతి
2) ఏక కేంద్రక పద్ధతి
3) యూనిట్ పద్ధతి
4) తార్కిక క్రమ పద్ధతి

152. ప్రయోగశాలలో నిర్వహించాల్సిన రిజిస్టర్.

1) క్యాష్ రిజిస్టర్
2) అడ్మిషన్ రిజిస్టర్
3) అక్సెషన్ రిజిస్టర్
4) అటెండెన్స్ రిజిస్టర్

153. ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినంను ఈరోజున జరుపుకుంటారు.

1) జూన్ 5
2) జూలై 11
3) సెప్టెంబరు 16
4) నవంబరు 1

154. ఇది 'సైన్స్ క్లబ్' నిర్వహించే కృత్యాలలో ఒకటి కాదు.

1) వర్తమాన వైజ్ఞానిక అంశాలపై చర్చలు జరపడం
2) విహార యాత్రలు నిర్వహించడం
3) చాక్‌పీసు, సబ్బులు మొదలైనవి తయారుచేయించడం
4) 'క్లబ్' కార్యక్రమాలకు కోసం చందాలు సేకరించడం

155. విజ్ఞానశాస్త్ర ప్రదర్శనల నిర్వహణలో పాటించాల్సిన సోపానాలను సక్రమంగా అమర్చి జవాబును గుర్తించండి.

ఎ) వ్యూహరచన
బి) సన్నాహం
సి) మూల్యాంకనం
డి) పని పంపిణీ
ఇ) అమలు జరుపుట

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.

1) ఎ, ఇ, డి, బి, సి
2) బి, ఎ, డి, ఇ, సి
3) బి, డి, ఎ, సి ఇ
4) ఎ, డి, బి, ఇ, సి

Teachingninja.in

156. ఇది ఉత్తమ నికష లక్షణాలలో ఒకటి కాదు.

1) సప్రమాణత
2) సృజనాత్మకత
3) విశ్వసనీయత
4) విషయ నిష్టత

157. జతపరచి సరియైన సమాధానాన్ని గుర్తించండి.

ఎ) ప్రారంభ మూల్యాంకనం
బి) నిర్మాణాత్మక మూల్యాంకనం
సి) సంగ్రహాత్మక మూల్యాంకనం
డి) లోప నిర్ధారణ మూల్యాంకనం

1) బోధన సమయంలో
2) టర్మ్ / విద్యా సంవత్సరం చివరన
3) విద్యార్థుల అభ్యసన ఆటంకాలను తెలుసుకోవటం
4) ఉద్యోగ ఎంపిక కోసం
5) తరగతిలో విద్యార్థి ప్రవేశానికి ముందు

సరియైన ఐచ్ఛికాన్ని ఎంచుకోండి.

1) ఎ-2, బి-1, సి-4, డి-5
2) ఎ-4, బి-2, సి-3, డి-1
3) ఎ-5, బి-2, సి-1, డి-3
4) ఎ-5, బి-1, సి-2, డి-3

158. రెడ్ రిబ్బన్ క్లబ్ దీనికి సంబంధించినది.

1) రక్త దాన శిబిరాలను నిర్వహించేది
2) ప్రథమ చికిత్సను అందించేది
3) ఎయిడ్స్‌కు సంబంధించిన అవగాహన కల్పించేది
4) ప్రమాద హెచ్చరికలు చేసేది

159. సూక్ష్మజీవుల అధ్యయనంలో జీవశాస్త్రానికి ఈ విజ్ఞానశాస్త్రానికి మధ్య సహ సంబంధం ఉంటుంది.

1) ఖగోళ శాస్త్రం
2) భౌతిక శాస్త్రం
3) గణిత శాస్త్రం
4) గణాంక శాస్త్రం

160. బోధనాభ్యసన జరుగుతున్నప్పుడు చేసేది.

1) సమస్యా విధాన మూల్యాంకనం
2) సంగ్రహణాత్మక మూల్యాంకనం
3) నిర్మాణాత్మక మూల్యాంకనం
4) ప్రక్షేపక పరీక్ష

Teachingninja.in